www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం




3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 139 | శుక్రవారం | 04 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4



### ఆ 25 వేల టీచర్ల
## నియామకాలు చెల్లవు

తొలిఅడుగు, న్యూఢిల్లీ : బంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో మమతా బెనర్జీ ప్రభుత్వానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ కేసులో దాఖలైన పిటిషన్లపై దర్యాప్తు చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ 25 వేల 753 టీచర్ల నియామకాలను చెల్లవని సుప్రీం స్పష్టంచేసింది. ఆ నియామ

2

### గుజరాత్‌లో కుప్పకూలిన
## ఫైటర్ జెట్



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్ : గుజరాత్‌లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఫైటర్ జెట్ విమానం ప్రమాదవశాత్తూ కూలిపోయింది. జామ్‌నగర్‌లో బుధవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన పైలట్ మృతి చెందగా.. మరొకరు గాయపడ్డారు. నైట్ మిషన్‌లో భాగంగా జాగ్వార్ యుద్ధ విమానాన్ని పైలట్లు నడుపుతుండగా సాంకేతికలోపంతో ప్రమాదం చోటచేసుకుంది. ప్రమాదానికి

2

### న్యాయమూర్తుల ఆస్తులపై
## కీలక నిర్ణయం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : న్యాయమూర్తుల ఆస్తుల వివరాలకు సంబంధించి కీలక నిర్ణయం వెలువడింది. పుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాల వెల్లడికి న్యాయమూర్తులు ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. ప్రతి ఏడాదీ క్రమంగా తమ ఆస్తుల వివరాలను భారత ప్రధాన న్యాయమూర్తికి వెల్లడించడానికి న్యాయమూర్తులు అంగీకరించారు. న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్ లోడ్ చేయాలని కూడా సీజేఐ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఢిల్లీ

2




### ఇది తీవ్రమైన
# అంశం

- చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దు
- తదుపరి ఆదేశాలిచ్చే దాకా పనులొద్దు
- మా ఆదేశాలు పాటించకపోతే.. సీఎస్ జైలుకే!
- సుప్రీం ధర్మాసనం

తొలిఅడుగు, హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యాని ంచింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను


2

### కోటి విరాళం చెల్లించే భక్తులకు
## ప్రత్యేక సౌకర్యాల



తొలిఅడుగు, డెస్క్ : టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. కోటి విరాళం చెల్లించే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించనుంది. ప్రత్యేక ఉత్సవ రోజుల్లో మినహా అన్ని రోజుల్లో ఈ ప్రత్యేక సౌకర్యాలు పొందవచ్చు. రూ. కోటి విరాళం ఇచ్చే దాతతో పాటు మరో నలుగురికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించనుంది. అదేవిధంగా విరాళం ఇచ్చే దాతకు ఏడాదిలో మూడ్రోజులు సుప్రభాత సేవ, 3 రోజులు బ్రేక్ దర్శనం, 4 రోజులు ప్రత్యేక ప్రవేశ దర్శనం సౌకర్యం ఉంటుంది. అలాగే దాతలకు ఏడా దిలో ఒకసారి వేదాశీర్వచనం పొందే వెసులుబాటు ఉంటుంది.

### హైదరాబాద్‌లో
## భారీ వర్షం



- జలమయమైన రహదారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, బాటసారులు

తొలిఅడుగు,, హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో సుమారు గంటపాటు వర్షం దంచి కొట్టింది. భారీగా కురిసిన వానతో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వర్షానికి వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని

2

## చాపకింద నీరుల బర్డ్‌ఫ్లూ

**హైదరాబాద్ నగరంలోకి అడుగుపెట్టేసింది..! వేల కోళ్లు మృత్యువాత..**



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ నగరానికి వైరస్ ముప్పు లేదని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.. ఆ మధ్యలో కాస్త చికెన్‌కు దూరంగా ఉన్నవారంతా ఇప్పుడిప్పుడే.. లాగించేస్తున్నారు.. ఈ లోగానే కోడి కూతపెట్టినట్టుగా నేనున్నానని.. ఎటు పోలేదన్నట్టుగా బర్డ్‌ఫ్లూ చాపకింద నీరుల సైలెంట్‌గా రెక్కలు విధిలిస్తోంది. అటు ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నర్సరావుపేటలో రెండేళ్ల చిన్నారి బర్డ్‌ఫ్లూ సోకి ప్రాణాలు వదిలిన ఘటన అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. ఆ ఘటన వెలుగులోకి వచ్చిన గంటల సమయంలోనే.. భాగ్యనగరంలో బాంబ్ లాంటి వార్త వెలుగులోకి వచ్చింది.బర్డ్‌ఫ్లూ వైరస్ ఎక్కడికీ పోలేదని.. మెల్లిగా హైదరాబాద్ చేరుకుందని అధికారులు షాకింగ్ న్యూస్ వెల్లడించారు. అవును హైదరాబాద్ శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలో ఉన్న ఓ పౌల్ట్రీ ఫార్మ్‌లో నాలుగు రోజుల క్రితం వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో.. కోళ్ల శాంపిల్స్ సేకరించిన అధికారులు.. ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించగా బర్డ్ ఫ్లూ అని తేలింది. దీంతో అప్రమత్తమైన అధికారులు కోడి గుడ్లు కూడా

2



### కలెక్టరేట్లను బాంబులతో
# పేల్చేస్తాం!

- నాగర్‌కర్నూల్, మల్కాజిగిరి కలెక్టర్లకు బెదిరింపులు
- మావోయిస్టు ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు పేరిట ఈ-మెయిల్స్

తొలిఅడుగు, నాగర్‌కర్నూల్, నాగర్‌కర్నూల్, మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్లను బాంబులతో పేల్చేస్తామంటూ వచ్చిన బెదిరింపు ఈ-మెయిల్స్‌తో ఒక్కసారిగా కలకలం రేగింది. కరీంనగర్‌కు చెందిన మావోయిస్టు ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు పేరిట కలెక్టర్లకు ఈ-మెయిల్స్ వచ్చాయి. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ భవనాన్ని గురువారం మధ్యాహ్నం 3:30 గంటలకు పేల్చేస్తామంటూ కలెక్టర్ బదావత్ సంతోషకు ఈ-మెయిల్ వచ్చింది. ఈ విషయాన్ని వెంటనే

2

# ఆ 25 వేల టీచర్ల నియామకాలు చెల్లవు

కాలను రద్దు చేస్తూ గతంలో కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును సీజేఐ జస్టిస్ సంజీవ్‌ఖన్నా ధర్మాసనం సమర్థించింది. ఆ పోస్టులకు సంబంధించి చేపట్టిన నియామక ప్రక్రియ మలినపడిందని ధర్మాసనం ఆక్షేపించింది. నియామకాలు రద్దైన ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులు ఇప్పటివరకు అందుకున్న జీతభత్యాలను వెనక్కి ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొంది. మానవీయ కోణంలో ఆలోచించి ఆ నియామకాల ద్వారా కొలువులు సాధించిన దివ్యాంగులు యథావిథంగా తమ ఉద్యోగాలు చేసుకోవచ్చని తీర్పునిస్తున్నట్లు తెలిపింది. మూడు నెలల్లోగా కొత్త నియామక ప్రక్రియ చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. అంతకుముందు ఈ కుంభకోణంపై గతేడాది ఏప్రిల్‌లో కలకత్తా హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీనికింద ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ఈ క్రమంలోనే తీర్పుపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలోనే దీనిపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం ఫిబ్రవరి 10న తీర్పును రిజర్వ్‌లో పెట్టి తాజాగా వెలువరించింది. ఇక, ఈ కుంభకోణంపై మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని గతంలోనే హైకోర్టు సీబీఐని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ దీదీ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏప్రిల్ 4న విచారణ జరుపుతామని ధర్మాసనం వెల్లడించింది.

# కలెక్టరేట్లను బాంబులతో పేల్చేస్తాం!

మొదటిపేజీ తరువాయి



అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌కు తెలియజేశారు. తక్షణమే ఎస్పీ, డీఎస్పీ శ్రీనివాసయాదవ్‌లు బాంబు, డాగ్‌స్క్వాడ్‌లను పంపగా.. కలెక్టరేట్‌లో అణువణువూ తనిఖీచేసి బాంబులకు సంబంధించిన ఆనవాళ్లు ఏమీలేవని నిర్ధారించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అంతకు ముందు బాంబు విషయం కలెక్టరేట్ అంతా తెలియడంతో సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులుతీశారు.

కలెక్టర్‌కు ఈ-మెయిల్ పంపిన ఐడీని సైబర్‌క్రైమ్‌కు అప్పగించామని, విచారణ జరిపి నిందితులను అరెస్టు చేస్తామని డీఎస్పీ తెలిపారు. కాగా గురువారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ అధికారిక మెయిల్‌కు కలెక్టరేట్‌ను పేల్చేస్తామంటూ బెదిరింపు మెసేజ్ వచ్చింది. అప్రమత్తమైన కలెక్టర్ శామీర్‌పేట పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు కలెక్టరేట్‌కు చేరుకుని సిబ్బందిని బయటకు పంపి బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీ చేపట్టారు. అనుమానాస్పద వస్తువులేమీ కనిపించకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. మెయిల్ అడ్రస్ తనిఖీ చేయగా మావోయిస్టు లక్ష్మణ్‌రావు పేరు చూపినట్టు సమాచారం. మెయిల్ చివర్లో 'అల్లాహు అక్బర్' అని కూడా ఉన్నట్లు తెలిసింది.

# చాపకింద నీరుల బర్డ్‌ఫ్లూ




మొదటిపేజీ తరువాయి

ఎవరికీ అమ్మొద్దు అని పౌల్ట్రీ యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయం బయటికి రావటంతో.. పౌల్ట్రీ యజమానులంతా ఇప్పుడు ఆందోళనలో ఉన్నారు. మరోవైపు.. ఇప్పుడిప్పుడే చికెన్ తింటున్న ప్రజలు.. భయాందోళనలకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే, సాధారణంగా బర్డ్‌ఫ్లూ వైరస్‌లు మనుషుల్లోకి ప్రవేశించవని చెబుతున్నారు. కానీ.. కొన్నిసార్లు జలుబు నుంచి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు కలిగిస్తాయని చెబుతున్నారు. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉంటుందని సూచిస్తున్నారు.

# గుజరాత్‌లో కుప్పకూలిన ఫైటర్ జెట్

మొదటిపేజీ తరువాయి

నడుపుతుండగా సాంకేతికలోపంతో ప్రమాదం చోటచేసుకుంది. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోడానికి కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్టు ఎయిర్ ఫోర్స్ అధికారులు తెలిపారు. పైలట్ మృతి తీవ్ర విచారకరమని, కష్టసమయంలో ఆయన కుటుంబానికి భారత వైమానిక దళం అండగా ఉంటుందని కూడా ఎయిర్ ఫోర్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. జామ్‌నగర్‌కు 12 కిలోమీటర్ల దూరంలోని సువర్ద గ్రామంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. విమానం కూలిన తర్వాత కాక్‌పీట్, వెనుక భాగం వేర్వేరు ప్రాంతాల్లో పడ్డాయి. అనంతరం చెలరేగిన మంటల్లో కాక్‌పీట్ దగ్ధమయింది. రోజువారీ శిక్షణలో భాగంగా రెండు సీట్ల జాగ్వార్ యుద్ధ విమానాన్ని పైలట్లు నడిపినట్టు ఐఏఎఫ్ అధికారులు తెలిపారు. రెండు ఇంజిన్లు కలిగిన జాగ్వార్ యుద్ధ విమానం.. రన్‌వే లేకుండానే టేకాక్ కాగలదు. ఎయిర్ ఫోర్స్ విస్తృతంగా ఉపయోగించే ఈ యుద్ధ విమానాన్ని 70వ దశకంలో తొలిసారి ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేర్చారు. గడిచిన కొన్నేళ్లలో అనేకసార్లు దీనిని అప్‌గ్రేడ్ చేశారు. లేజర్ గైడెడ్ బాంబులు, నైట్-విజన్ సామర్థ్యం దీని సొంతం. ఒకేసారి అనేక బాంబులు,


మిసైళ్లను మోసుకెళ్లగలిగే జాగ్వార్.. అణు బాంబులు మోసుకెళ్లగలిగిన ఐఏఎఫ్‌లోని కొద్ది విమానాల్లో ఒకటి.

# న్యాయమూర్తుల ఆస్తులపై కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు లభించిన నేపథ్యంలో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించడంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫుల్‌కోర్టు సమావేశంలో తమ ఆస్తులను భారత న్యాయమూర్తికి వెల్లడించేందుకు అంగీకరించారు. గతంలో కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలపై కొంతమేర చర్చ జరిగింది. 2009లో న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించాలని కొంతమంది పేర్కొన్నారు. దానిపై ఒత్తిడి పెరిగినప్పటికీ ఆస్తుల ప్రకటన అనేది స్వచ్ఛందంగా ఎవరైనా వెల్లడించవచ్చు కానీ... కచ్చితంగా వెల్లడించాలన్న నియమం లేదు. న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించి అనేక చర్చలు జరిగాయి. ఆ సమయంలో పలువురు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు ముందుకు వచ్చారు కూడా. కానీ మరికొందరు మాత్రం దాన్ని వ్యక్తిగత స్వేచ్ఛగా భావించారు. అయితే ప్రస్తుతం ఫుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దీని వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగే అవకాశం ఉంది అనేది జడ్జిలు చెబుతున్నారు. న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన అనేది చారిత్రాత్మకమైన నిర్ణయం. ఇంతకు ముందు కేవలం సీబీఐ మాత్రమే ఆస్తుల వివరాలను వెల్లడించడం జరిగేది.. కానీ వాటిని వెబ్‌సైట్‌లో పెట్టలేదు. కానీ ఇప్పుడు సీజేఐ, ఇతర న్యాయమూర్తులు అందరూ కూడా తమ ఆస్తుల వివరాలను వెల్లడించాలని నిర్ణయించుకున్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్ ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వర్షపు నీరుతో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడ్డారు. నగరంలో వర్షం కారణంగా పలు చోట్ల విద్యుత్ నిలిచిపోయింది. సెక్రటేరియట్ ముందు చెరువును తలపిస్తున్న రహదారి : భారీగా కురిసిన వర్షానికి తెలంగాణ సెక్రటేరియట్ ముందు రహదారులు చెరువును తలిపించాయి. రహదారులపై భారీగా నీరు చేరడంతో అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఛార్మినార్‌లోని ఓ మీనార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది.



మొదటిపేజీ తరువాయి

# ఇది తీవ్రమైన అంశం

ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది.

తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా



మొదటిపేజీ తరువాయి

ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది.



## అన్యాయాన్ని ఎదిరిస్తే అరెస్ట్ లా...? లూటీ తప్పంటే లాఠీ దెబ్బలా...?



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 03 :ప్రకృతి నిర్మాణమైన పచ్చని అడవిని, జీవులను పరిరక్షించుకోవాలని కోరుతూ పోరాటం చేస్తున్న హెచ్ సి యు విద్యార్థులపై లాఠి ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖుని చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు విద్యార్థులే అగ్ని మంటలై మరో ఉద్యమం మొదలుపెడుతాం అంటూ గజ్వేల్ మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పంగ మోహన్ బాబు మండిపడ్డారు. 1969 నుంచి నేటి వరకు కాపాడుకుంటూ వస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కోని ప్రభుత్వం అమ్ముకోవడం యావత్ తెలంగాణ కు సిగ్గుతో కూడిన చర్య అన్నారు, అన్నీ రష్టాల ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలపై, సంక్షేమ పథకాలపై దృష్టి పెడుతుంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అబద్దాలు, భూతులు, అరెస్ట్ లు, కేసులు, అంటూ తెలంగాణ గౌరవాన్ని మంటల్లో కలుపుతున్నారు, అందినకాడికి లూటీ, ఎదిరిస్తే లాఠి అనే సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పాటిస్తుంది,

గుర్తుంచుకోండి విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బతికి బట్టకట్టినట్టు చరిత్రలో లేదు, తప్పకుండ వచ్చేరోజుల్లో కాంగ్రెస్ తనంతట తానే సమాధి చేసుకునే విధంగా విద్యార్థులు బొంద తోడి పెడతారు, అంటూ ఈ రోజు మీది కావొచ్చు కానీ రేపు రాబోయే అధికారం విద్యార్థులదే మర్చిపొద్దు అని అన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం నుండి విడదీయడం కోసమే కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రలు



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 03 : మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామంలో మండల అధ్యక్షుడు రాముల కుమార్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ముందట పెట్టకుండా రాజ్యాంగంతో ఏ సంబంధం లేని మహాత్మా గాంధీని ముందట పెట్టడం కోసమే ఈ ప్రచారాలని భారతీయ జనతా పార్టీ తెలుపుతుంది ఒకరకంగా రాజ్యాంగ రచయిత అయిన బిఆర్ అంబేద్కర్ జై భీమ్ ముందట పెట్టకుండా జై బాపు అని ముందట పెట్టి అంబేద్కర్ను కించపరిచే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుంది దీన్ని మేధావులు దళిత సంఘ నాయకులు గ్రహించి జై బాపు తీసే విధంగా ఎందుకు ప్రశ్నించడం లేదని ఈ ఈ సందర్భంగా వారిని ప్రశ్నిస్తున్నా? స్వతంత్ర సమరయోధుడిగా జాతిపితగా మహాత్మా గాంధీకి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జాతీయ ఉపాధి హామీ పనికి స్వచ్ఛభారత్ మిషన్ కి గాంధీ పేరు పెట్టడం ద్వారా గాంధీని గౌరవించిందని కానీ కాంగ్రెస్ అంబేద్కర్ పేరును రాజ్యాంగం నుండి దూరం చేయడం కోసమే ఈ యాత్రలు చేస్తుంది.భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుంది అప్పటి కాంగ్రెస్ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి దేశ ప్రజలను చీకటిలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్కే చెందినది భారత రాజ్యాంగ కర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని చట్టసభల్లోకి రాకుండా అంబేద్కర్ పై కాంగ్రెస్ నాయకులతో పోటీ చేయించి ఆనాడే అంబేద్కర్ను అవమానించి ఈరోజు మళ్లీ రాజ్యాంగ కర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందట పెట్టకుండా రాజ్యాంగం రచించడంలోసంబంధంలేని జై బాపు ముందట పెట్టడం ద్వారా

మరోసారి అంబేద్కర్ను అవమానించింది కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ మార్చిన విషయాలను దేశ ప్రజలు మర్చిపోలేదని ఇప్పుడు ఆ పేరుతో ప్రజల్లోకి వచ్చి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అని చెప్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ నాయకులు గమనించాల్సింది జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రలు కాకుండా మేము మహిళలకు 2500 ఇస్తున్నం వికలాంగులకు వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తున్నాం అంటూ ప్రజల్లోకి వెళ్తే బాగుంటుంది ప్రజలకు ఇచ్చిన హామీలు పక్కదారి పట్టించేందుకే ఈ యాత్రలు చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ తెలుస్తుంది. భారతీయ జనతా పార్టీ పైన రాజ్యాంగాన్ని మారుస్తుందని అపోహను సృష్టిస్తున్నారు రాజ్యాంగాన్ని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ గారు భగవద్గీతగా చూస్తున్నారని అలాంటి రాజ్యాంగంపై భారతీయ జనతా పార్టీకి అపారమైన గౌరవం ఉండి గత 11 సంవత్సరాలుగా పరిపాలన చేస్తుంది ఈ విషయాన్ని ప్రజలు మళ్ళీ నమ్మితే కాంగ్రెస్ పార్టీ చెత్త బుట్టలో కలుస్తుందనే ఉద్దేశంతో ఈ యాత్రలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు ప్రజలు అమాయకులు కారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు మీ గ్రామాల్లోకి వస్తే మహిళలకు 2500 ఇస్తున్నారా వికలాంగులకు 6000 ఇస్తున్నారా వృద్ధులకు 4000 ఇస్తున్నారా అనే నిలదీయాలని భారతీయ జనతా పార్టీ ప్రజలను కోరుతుంది సన్న బియ్యం డబ్బులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రచారం చేసుకుంటున్నా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో బియ్యానికి నిధులు ఎందుకు కేటాయించలేదని నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఇస్తుందని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంతో నడిచే పథకాలను స్వల్ప వాటాతో మేమే చేస్తున్నామని చెప్పుకునే విధానం అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కు మాత్రమే చెల్లుతుంది. విలేకరుల సమావేశంలో కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు బైరెడ్డి సంపత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముప్పు మహేశ్, మర్రి రవీందర్,%దీజీవీ% అధ్యక్షులు నరెడ్ల చైతన్య రెడ్డి,%బాదీజ% మండల అధ్యక్షులు మండల సాయి బాబా, భూత్ అధ్యక్షులు పోచంపల్లి సహదేవ్ మరియు రావుల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి భవిష్యత్తు కోసం జై బాపు,జై భీమ్,జై సంవిదాన్



తొలిఅడుగు, ఇల్లంతకుంట, ఏప్రిల్ 03 : ఎఐసిసి మరియు టిపిసిసి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా చేస్తున్న రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఈ రోజు హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గారి దిశా నిర్దేశంతో ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామం నుంచి లక్ష్మాజీపల్లి గ్రామం వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టడం జరిగింది.అంబేద్కర్ గారి, గాంధీ గారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని గ్రామస్తులందరితో ప్రతిజ్ఞ చేసి పాదయాత్ర ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులూ మహిళాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి ఇవ్వాలి

- ఎన్నిసార్లు ఓడిన పార్టీని నమ్ముకొని ఉన్న నేత
- కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది:- ఏప్రిల్ 03 : ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి ఇవ్వాలని బుగ్గారం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నగునూరి నర్సా గౌడ్ పేర్కొన్నారు. ఎస్సీ మాదిగ సామాజిక వర్గంలో మంత్రి పదవి రేసులో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందడుగులో ఉన్నట్లు వినిపిస్తున్న వార్తలు నిజం కావాలని తప్పకుండా ఆయనకు మంత్రి పదవి రావాలని అన్నారు ఇది పేద ప్రజల కోరిక అని అన్నారు. గత ఎన్నికల్లో రాజ్యాంగ బద్ధంగా గెలిచినప్పటికీ అప్పుడున్న అధికారుల తప్పిదం వల్ల ఓడిపోయారని అయినప్పటికీ మా నాయకుడు లక్ష్మణ్ కుమార్ ప్రజల మధ్యనే ఉండి సేవ చేశారని ఆయన చేసిన కృషిని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే క్యాబినెట్ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని తెలిపారు.

## సమయపాలన లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా లేబర్ ఆఫీస్ సిబ్బంది ..




తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 03 : హుజురాబాద్ లేబర్ ఆఫీస్ సమయపాలన లేకుండా వారికీ ఇష్టం వాచినట్టు వ్యవహరిస్తున్నారు ఈ రోజు హుజురాబాద్ లేబర్ ఆఫీస్ 11:30 కాస్తున్న అధికారులు కానీ ఆఫీస్ సిబ్బంది కానీ తెరువకపోయేసరికి చాలామంది లేబర్ కార్మికులు ఆఫీస్ కి వచ్చినా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఆఫీస్ ముందు కనీసం అధికారుల నెంబర్ లేదా లేబర్ టూల్ ఫ్రీ నెంబర్ లేకపోయేసరికి ఆఫీస్ కి వచ్చిన ప్రజలు కార్మికులు ఎం చేయాల్నో తెల్వక ఇబ్బంది పడుతూ పడిగాపులు కాస్తున్నారు , తక్షణమే ఉన్నతాధికారులు హుజురాబాద్ లేబర్ ఆఫీస్ అధికారులుపైన సిబ్బంది పైన చర్యలు తీసుకొని సక్రమంగా సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆదిలాబాద్ జిల్లాల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొన్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ..

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 3 : ఈ నెల 27 న వరంగల్ లో జరగనున్న బహిరంగ సభ , పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ అంశంపై సమావేశంలో చర్చించారు . పలు అంశాలపై బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ గారు రెండు జిల్లాల ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్ , జోగినపల్లి సంతోష్ కుమార్ , మాజీ మంత్రి , ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ . రమణ , ఎమ్మెల్యేలు డా . కల్వకుంట్ల సంజయ్ , పాడి కౌశిక్ రెడ్డి , అనిల్ జాదవ్ , కోవా లక్ష్మి , పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు (కరీం నగర్ ), తోట ఆగయ్య (సిరిసిల్ల ), జోగు రామన్న (ఆదిలాబాద్ ), బాల్క సుమన్ ( మంచిర్యాల ),

మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీష్ కుమార్ , రసమయి బాల కిషన్ , సుంకే రవి శంకర్ , దాసరి మనోహర్ రెడ్డి , కోరుకంటి చందర్ , పుట్టా మధు , కల్వకుంట్ల విద్యాసాగర రావు , నడిపెల్లి దివాకర్ రావు , దుర్గం చిన్నయ్య , పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు , పార్టీ జిల్లాల నాయకులు దావా వసంత , చల్మెడ లక్ష్మీ నరసింహారావు , జాన్సన్ నాయక్ , రామకృష్ణారెడ్డి , రమాదేవి , కిరణ్ కొమ్మెర , విలాస్ , శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు . ఈ నెల 27 న వరంగల్ లో

జరగనున్న బహిరంగ సభ , పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ అంశంపై సమావేశంలో చర్చించారు . పలు అంశాలపై బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ గారు రెండు జిల్లాల ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్ , జోగినపల్లి సంతోష్ కుమార్ , మాజీ మంత్రి , ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ . రమణ , ఎమ్మెల్యేలు డా . కల్వకుంట్ల సంజయ్ , పాడి కౌశిక్ రెడ్డి , అనిల్ జాదవ్ , కోవా లక్ష్మి , పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు (కరీం నగర్ ), తోట ఆగయ్య (సిరిసిల్ల ), జోగు రామన్న (ఆదిలాబాద్ ), బాల్క సుమన్ ( మంచిర్యాల ),

మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీష్ కుమార్ , రసమయి బాల కిషన్ , సుంకే రవి శంకర్ , దాసరి మనోహర్ రెడ్డి , కోరుకంటి చందర్ , పుట్టా మధు , కల్వకుంట్ల విద్యాసాగర రావు , నడిపెల్లి దివాకర్ రావు , దుర్గం చిన్నయ్య , పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు , పార్టీ జిల్లాల నాయకులు దావా వసంత , చల్మెడ లక్ష్మీ నరసింహారావు , జాన్సన్ నాయక్ , రామకృష్ణారెడ్డి , రమాదేవి , కిరణ్ కొమ్మెర , విలాస్ , శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు .





# నూతనంగా నిర్మించిన పలు సిసి రోడ్లను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం

**- ఎమ్మెల్యే పాయం గారికి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు**

తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 03 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పర్యటనలో భాగంగా చోప్పాలా గ్రామపంచాయితీ తుమ్మలగూడెం పంచాయితీలి అనంతరం పంచాయితీ, పద్మాపురం పంచాయితీ పరిధిలోగల గ్రామాలలో 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన,పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసి సీసీ రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిచారు. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తేగ తక్షణమే స్పందించి తగు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు ఇచ్చిన మాట ప్రకారంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయించి ప్రజల కష్టాలను తీరుస్తున్న లిఎమ్మెల్యే పాయం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, పోలెబోయిన శ్రీవాణి గారు, ఎర్ర సురేష్ గారు, రాందాస్ గారు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు





# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు

తొలిఅడుగు, కరకగూడెం, ఏప్రిల్ 03 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం గొల్లగూడెం గ్రామంలో రేషన్ షాప్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి స్వయంగా లబ్ధిదారులకు బియ్యం అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ఈ యొక్క కార్యక్రమంలో కరకగూడెం %వీ=ా% నాగ ప్రసాద్ గారు, %వీాణూ% కుమార్ గారు, మండల అధికారులు, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ గారు, పోలబోయిన శ్రీవాణి గారు, ఎర్ర సురేష్ గారు, రాందాస్ గారు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు



# సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ మెటీరియల్ షిఫ్టింగ్ లో తలెత్తిన అనుమానాలు నివృత్తి చేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జిఎం డి శ్యాంసుందర్ గారికి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**



తొలిఅడుగు, ఏప్రిల్ 03 : సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ మెటీరియల్ షిఫ్టింగ్ లో సింగరేణి సంస్థకు కాంట్రాక్టర్ నష్టం చేస్తున్నారన్న విషయంపై తలెత్తిన అనుమానాలు నివృత్తి చేయాలనీ కోరుతూ గురువారం నాడు ఏరియా ఎస్ ఓ టు జిఎం డి. శ్యాంసుందర్ గారికి వినతి పత్రం అందజేసినట్లు మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ లో నిర్దేశించిన గనులకు రోజుకో పది ట్రక్కుల మిక్సింగ్ బ్లాస్టింగ్ మెటీరియల్ మందును సైట్ మిక్సింగ్ స్లాట్ (ఎస్ఎంఎస్) ప్లాంట్ నుండి ఎక్స్ ప్లోజివ్ క్యారియర్ల ద్వారా పంపిస్తున్నారు. దానితోపాటు ప్లాంట్లోనేఆరు వందల లీటర్ల వాటర్ ను కూడా దొంగ చాటుగా నింపుకొని మొత్తం నీళ్లతో కలుపుకుని మెటీరియల్ గానే లెక్కలోకి చూపిస్తున్నారన్నది బాబురావు అనుమానాన్ని వెలిబుచ్చారు. నిబంధనల ప్రకారం వే బ్రిడ్జి లో కాటా వేయకుండా వాటర్ పట్టొద్దని గతంలో ఉన్న డైరెక్టర్లు అన్ని ఏరియాల జిఎం లకు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు కానీ అందుకు విరుద్ధంగా మణుగూరు ఎస్ఎంఎస్ ప్లాంట్ కాంట్రాక్టర్ అధికారుల కళ్ళుగప్పి లేదా వారితో అవగాహన కలిగి ఉన్నారో తెలియదు సింగరేణి సంస్థకు నష్టం చేస్తున్నారన్నారు. ఒక ట్రక్కు కొచ్చి ఆరు వందల లీటర్లు అంటే సుమారుగా ఆరు టన్నులు ఆ విధంగా పది ట్రక్కులకు నెలకు రెండు లక్షల రూపాయల పైచిలుకు కాంట్రాక్టర్ కి లబ్ధి చేకూరూతున్నదన్నారు.అంటే ఆమెరకు కంపెనీకి కూడా నష్టం జరుగుతున్నదని అర్థం చేసుకోవాలన్నారు. ఇదంతా ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజ్మెంట్ మరియు సింగరేణి సెక్యూరిటీ విభాగం నిఘా లోపమా ఇలాంటి విషయాలు మాలాంటి వారికి యోగుల ద్వారా తెలిసి సంస్థ శ్రేయోభిలాషులుగా ప్లాంట్ అధికారుల దృష్టికి తీసుకుని వెళదామా అంటే అక్కడ ఒక అతి అధికారి అతి చేష్టలు మాలాంటి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనలో గౌరవ ఎండి బలరాం గారి పిలుపుకు స్పందించి జనరల్ మేనేజర్ల నుండి జనరల్ మజ్దూర్ల వరకు ఇతర ఉన్నతాధికారులు కార్మికులు అధికారులు సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తారతమ్యం లేకుండా పగలనకా రాత్రనక ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కష్టపడి పనిచేస్తుంటే ఇలాంటి కాంట్రాక్టర్ల స్వార్థానికి కంపెనీ నష్టానికి గురవుతోందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తను సేకరించిన సమాచారాన్ని ఏరియా యాజమాన్యానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ అంశంపై వెంటనే సింగరేణి విజిలెన్స్ అధికారులతో సమగ్ర దర్యాప్తు జరిపించి వాస్తవం అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేవిధంగా బాధ్యులపై కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్ఎంఎస్ ప్లాంట్ లో అతిచేష్టల అధికారిపై కూడా యాజమాన్యం దృష్టిపెట్టాలని ఆయన ఆ వినతిపత్రం లో యాజమాన్యాన్ని కోరినట్లు తెలిపారు.

# ఉపాధి కూలీలకు రోజుకు 600 వేతనం ఇవ్వాలి.!

**– జాబ్ కార్డు కలిగిన ప్రతికూలికి కూలి బీమా వర్తింప చేయాలి**

**– ఏ ఐ యుకేఎస్. ఏఐపికెఎంఎస్ డిమాండ్**

తొలి అడుగు, వైరా, ఏప్రిల్ 3 : వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ప్రతికూలికి కూలి బీమా వర్తింపచేయాలనిఅఖిలభారత ఐక్య రైతు సంఘం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకులు బానోతు ధర్మ.డిమాండ్ చేశారు గురువారం.జూలూరుపాడుమండల ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిఅఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ. పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టెంట్లు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి సదుపాయం కల్పించాలని , మజ్జిగ ప్యాకెట్లు అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో అనారోగ్యానికి గురైన కూలీలకు ప్రభుత్వమే వైద్య సౌకర్యం ఉచితంగా కల్పించాలని ఆయన కోరారు. పని పరికరాలైన గడ్డపారలు పారలు తట్టలు నీడకు టెంట్లు తక్షణమే ఉపాధి కూలీలకు అందజేయాలని కోరారు. కూలీలకు పేస్లిప్పులను అందజేయాలని అదేవిధంగా వారానికి ఒకసారి పేమెంటు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీలకు సరిపడా వేతనం అందించేందుకు ప్రభుత్వం ,అధికారులు చర్యలు చేపట్టాలని బానోతు ధర్మ కోరారు. వేసవికాలంలో వేసవి బోనస్ కింద 50% అదనంగా కూలికి కలిపి చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు భీమా తరహాలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని దానికి ప్రభుత్వమే నిధులు సమకూర్చాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఉపాధి పథకం పనిని రెండు వందల రోజులకు పొడిగించాలని, కూలీలకు కొలతలు లేకుండా వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారి వేతనాలను నెలలుగా చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఉపాధి కూలీలకు గత



సంవత్సరం రావలసిన పెండింగ్ వేతనాన్ని తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు పారుపల్లి బాబురావు రాయల సిద్దుమండల నాయకులు పైదా వెంకటేశ్వర్లు కల్తి శేఖర్ లింగాల రాములు బీ. బాబు పి కృష్ణారావు భానుతు జగదీష్ కళ్యాణ్ వి పండుఎన్ బాబు కంగాల రంజిత్ కుమార్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల విలువతో నూతన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**– ఎమ్మెల్యే పాయం గారికి ఘన స్వాగతం పలికిన గొల్లగూడెం గ్రామ ప్రజలు**

తొలిఅడుగు, కరకగూడెం, ఏప్రిల్ 03 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం గొల్లగూడెం గ్రామంలో 20 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచేందుకు కృషి చేస్తుందని , గొల్లగూడెం గ్రామపంచాయితీలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, గ్రామ పంచాయతీ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ఈ యొక్క కార్యక్రమంలో



కరకగూడెం %వీ=ూ% నాగ ప్రసాద్ గారు, %వీుణూ% కుమార్ గారు, %జ×% వెంకటేశ్వర్లు గారు, ప్రభుత్వ అధికారులు, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ గారు, పోలబోయిన శ్రీవాణి గారు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం రూ.4 లక్షల ఆర్థిక సాయం...



తొలిఅడుగు, ఏప్రిల్ 03 : తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి భారీ స్పందన వస్తోంది. ఏప్రిల్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 6.2 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ పథకం ద్వారా %ూజ, ూ, దీజ%, మైనారిటీలు, %జుదీజ/జుఔ% వర్గాల వారికి రూ. 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు. రాయితీలు, బ్యాంకు రుణాల ద్వారా సొంతంగా వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. దీంతో ఈ పథకం కోసం యువత అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రాలకు లక్షల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి...

ఈ పథకం కోసం %శీఅశ్రీఱఅవ% లో అప్లై చేసినవారు వారు అప్లై చేసిన %ఖీశీతీఎ% తో అర్హతకు సంబంధించిన సర్టిఫికెట్స్ జెరాక్స్లను బూర్గంపాడు ఎంపీడీవో కార్యాలయంలో లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు అని తెలియజేయడం జరుగుతుంది...

## రెండో విడుత దళిత బంధు లబ్దిదారులు హుజురాబాద్ మండల ఎంపీడీవో కు వినతి

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 03 : మండలంలో దళిత బంధు లబ్ధిదారులు ఈరోజు ఎంపీడీవో ఆఫీసులో గతంలో దళిత బంధుకు సంబంధించినటువంటి పైలెట్ ప్రాజెక్టు తలపెట్టిన దళిత బంధు మొదటి విడత రాగా రెండో విడతను అమలు చేసిన కూడా ఎందుకు సర్వేలు జరపడం లేదని ఎంపీడీవో గారిని పలువురు దళిత బంధు లబ్ధిదారులు మరియు దళిత సామాజికవర్గ నాయకులూ కలసి అడగడం జరిగింది అలాగే మాకు గతంలో రావలసినటువంటి రెండో విడత ఇప్పించడం కొరకు మేము గతంలో బాగా కష్టపడ్డం ఇప్పటివరకు రెండో విడత అమల్లోకి వచ్చిన కూడా దీన్ని పట్టించుకోవడం లేదని ఎంపీడీవో గారికి తెలియచేయడం జరిగింది దళిత బందుకు సంబంధించినటువంటి వినతి పత్రాన్ని కూడా ఎంపీడీవో గారికి ఇవ్వడం జరిగింది ఎంపీడీవో ఇల్లంతకుంట చుట్టుపల్లెలో సర్వేలు జరుగుతున్నాయి ఇప్పుడు హుజరాబాద్ నియోజకవర్గం లో సర్వేల ప్రకారం గానే రెండో విడత యూనిట్లో ఉన్నాయా లేవా అనేది చూసుకుంటూ మేము సర్వే ప్రకారం గా నవమి తర్వాత సర్వేలు చేస్తూ రెండో విడత యూనిట్ ఇవ్వడం




జరుగుతుందని ఎంపీడీవో తూర్పాటి సునీత లబ్ధిదారులకు తెలియచేసారు ఈ కార్యక్రమంలో రెండోవిడత రాణి దళిత బంధు లబ్ధిదారులు మరియు దళిత నాయకులూ పాల్గొన్నారు .

## టేకు ప్లాంటేషన్ పరిశీలించిన ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్

తొలిఅడుగు, జీలుగుమిల్లి, ఏప్రిల్ 03 : మండలంలోని దర్భ గూడెం బీట్ పరిధిలోని రమణక్కపేట టేకు ప్లాంటేషన్ పరిశీలించిన అమరావతి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ చలపతిరావు పరిశీలించారు. టేకు ప్లాంటేషన్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అధికారులు టేకు జామ్ ఆయిల్ ప్లాంటేషన్లపై నిఘ పెంచాలని అధికారులను ఆదేశించారు. అక్రమ రవాణా పై అధికారులు దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ శుభము. సబ్ డి ఎఫ్ ఓ వెంకటసుబ్బయ్య. ఎఫ్ఆర్ఓ దుర్గ కుమార్ బాబు. డిప్యూటీఆర్ఓ ధర్మారావు. ఎఫ్ బి ఓ లలిత కుమారి. ఎఫ్ బి ఓ మారేషు. సిబ్బంది పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికులు, (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**– చలివేంద్రాన్ని ప్రారంభించిన జూలూరుపాడు వెంగ న్నపాలెం గ్రామపంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, హరిబాబు**

తొలి అడుగు, జూలూరుపాడు, ఏప్రిల్ 03 : మండల కేంద్రంలో వెంగ న్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని వెంగ న్నపాలెం జూలూరుపాడు గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ తీవ్ర ఎండల వల్ల పేదలకు మంచినీటి దాహాన్ని తీర్చేందుకు ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు, బస్టాండ్ సెంటర్లో వందలాదిమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ మంచినీటి ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేశారని ఈ చలివేంద్రకేంద్రం అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సిలివేరి నరసింహారావు, గుడిమెట్ల సీతయ్య, ఎస్కే కరీముల్లా, వేముల నరసింహారావు మోట పో తుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ప్రజా సమస్యల పైన ఇంటింటి సర్వే జరపాలి : సిపిఎం

తొలిఅడుగు, బూర్గంపాడు, ఏప్రిల్ 03 : సారపాక సిపిఎం పార్టీ కార్యాలయం పాపినేని సరోజన అధ్యక్షున జరిగిన కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొని ప్రజా సమస్యలపై సర్వే చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల తో పాటు స్థానిక సంస్థల పైన సర్వే చేయాలని సిపిఎం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ సర్వేలు జరుగుతున్నాయని ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఉపాధి కార్మికులకి 12000 వృద్ధాప్య పింఛన్లు 4000 మా లక్ష్మి పేరుతో 2500 కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం రైతు రుణమాఫీ రైతు బంధు పోడు భూములు పట్టాలు మంచినీళ్లు సమస్య ఇంటి నెంబర్లు తో పాటు ఉపాధి కార్మికులకు పని గ్యారంటీ చూపించాలని ఇంకా ఇతర సమస్యల పైన ఈ నెల లాస్ట్ వరకు సర్వేలు చేయటం గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్ణయించడం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ప్రజా సమస్యల పైన ఆందోళన పోరాటం చేయాలని అన్నారు అదేవిధంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ మండలంలో అనేకమైన సమస్యలతో పాటు గ్రామపంచాయతీ కార్మికులు మూడు నెలలు వేతనాలు రాకపోవటం వీటి అన్నిటి పైన స్థానిక సమస్యల పైన ప్రజలు సహకరించాలని ఆ రకంగా మన హక్కుల గురించి గొంతు ఎత్తి నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ప్రజల పైన




ఉందని అన్నారు ఇంకా ఎంత కాలం ఉందాం అందరూ సహకరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు %ూఖ% అబిదా, కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది:- ఏప్రిల్ 03 : జై బాపు- జై భీమ్ -జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా గురువారం రోజున పెగడపెల్లి మండలం నంచర్ల నుండి దేవికొండ మీదుగా ల్యాగలమర్రి వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

గత కొన్ని రోజుల క్రితం పార్లమెంట్లో కేంద్ర మంత్రి గా వ్యవహరిస్తున్న అమీషా గారు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ గారి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని,వారిని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని,ఒక బాధ్యత గల మంత్రి పదవిలో ఉంటూ ఈ విధంగా అంబేద్కర్ గారి పైన అనుచిత వ్యాఖ్యలను చేయడాన్ని ప్రతి గ్రామ గ్రామాన తెలిపే విధంగా జై బాపు,జై భీం,జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందనీ,దీన్నీ బట్టి బీజేపీ పార్టీ అణచివేత ధోరణి,కుటిల బుద్ధి బయటపడిందని,అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే ఈ రోజు మోడీ గారు,ప్రధానమంత్రి కుర్చీలో అమిత్ షా గారు హెూం శాఖ కుర్చీలో కూర్చున్నారన్న విషయం మర్చిపోవద్దని,నేను ఒక ఎమ్మెల్యేగా,విప్ గా హెూదాలో కొనసాగుతున్న అంటే దానికి అంబేద్కర్ గారు పెట్టిన బిక్ష అని,అమిత్ షా గారి పైన చర్యలు తీసుకొని వారిని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేంత వరకు పాదయాత్ర మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.




ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శోభారాణి కాసుగంటి రాజేందర్ రావు పూసల తిరుపతి కడారి తిరుపతి చెట్ల కిషన్ చాట్ల విజయభాస్కర్ పురుషోత్తం అనిల్ గౌడ్ ఆకుల విష్ణు కొండం మధుసూదన్ రెడ్డి వన్ రెడ్డి తడగొండ రాజు కొత్తూరు విష్ణు శ్యాంసుందర్ రెడ్డి సత్తిరెడ్డి బైరి రాజు లై శెట్టి శంకరయ్య తడగొండ లక్ష్మణ్ మందపల్లి అంజయ్య మారం కొమురయ్య కర్ణ కంటి మల్లారెడ్డి కల్లేపల్లి రాజు తిరుపతి తడగొండ తిరుపతి అంజి నాయక్ ఇస్లావతి రవి నాయక్ సత్యనారాయణ రెడ్డి ప్రభాకర్ రెడ్డి కట్ల సత్తయ్య పుల్కం జలపతి నీరు రాజేందర్ బుర్ర రమేష్ గౌడ్ అశోక్ గౌడ్ అనిల్ గౌడ్ మేక రాయమల్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే మోసం..

- వాయిదా పద్దతిలో కూడా అమలు చేయని హామీలు..
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్...



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది:- ఏప్రిల్03 :పెగడపల్లి : అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేశామని అబద్దాలు చెప్పి తెలంగాణా ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ అంటేనే మోసం అని అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో అమలు చేస్తామని తర్వాత పండుగలు పబ్బాలు అంటూ కాలం వెల్లదీస్తుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పెగడపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి తెలంగాణా ఆదాయం ప్రతినెల పద్దెనిమిది వేల కోట్లని అందులో ప్రభుత్వం జీతాల రూపంలో అరువేల అయిదు వందల కోట్లు, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ రూపంలో మరో అరువేల అయిదు వందల కోట్లు చెల్లిస్తే మిగతా అయిదు వందల కోట్లు సంక్షేమ పథకాలకు సరిపోవడం లేదని చెప్పి ఇన్ని హామీలు అమలు చేశామని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని రైతు భరోసా ఇవ్వకున్నా రెండు లక్షలు రుణమాఫీ చేయకున్న అయిదు వందలు బోనస్ రాష్ట్రములోని ఇంకా సగం మంది రైతులకు ఇవ్వకున్నా ఇచ్చినట్టు చెప్పడం అయిదు వందలకు సిలిండర్ ఇవ్వకున్నా ఇచ్చినట్టు చెప్పడం చూస్తే ఇక ఏఒక్క హామీ కూడా అమలు చేయకుండా చేతులు ఎత్తేయడమేనని అందుకే ప్రతి విషయానికి గత ప్రభుత్వం తప్పిదం వల్లే జరిగిందని నెట్టేయడం సరికాదని గత ప్రభుత్వం అప్పులు తప్పులు చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే బిఆరెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి తేడా లేదని రెండు పార్టీలు ప్రజలను మోసం చేయడానికి కంకణం కట్టుకున్నాయని ఏద్దేవాచేశారు. హామీల అమలుకు గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని అన్నారు.మహిళా సంఘాలకు అయిదు లక్షలు రుణమాఫీ చేసి పది లక్షలు వడ్డీలేని ఋణం ఇవ్వడం ప్రతినెలా 2,500/- స్కూటీల పంపిణి, తులం బంగారం అంటూ మహిళలను నాలుగు వేలు ఫించన్ అంటూ వృద్ధులను నిరుద్యోగ భృతి అంటూ నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఆరు గ్యారంటీల నుండి ప్రజల ద్రుష్టి మల్లించడానికే హైడ్రా హెచ్ సి యూ లాంటి వివాదాలకు తెర లేపుతున్నాడని విమర్శించారు.ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం పంపిణి చేయకున్నా చేసినట్టు గొప్పలు చెప్పడం సరికాదన్నారు..

# వర్షానికి తడిసి ముద్దయినా పంట.

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 03 :సిద్ధిపేట జిల్లా :- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ లో అధికారుల నిర్లక్ష్యానికి ఆరుగాలలు కష్టపడి పండించిన రైతుల ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ లో గత పదిరోజులుగా పొద్దు తిరుగుడు ధాన్యం అమ్మకం కోసమని సమీప గ్రామాల రైతులు తీసుకుని వచ్చారు. కాగా రేపు మాపు అంటూ కొనుగోలు విషయంలో అధికారులు జాప్యం చేశారు.ఈ క్రమంలో గురువారం కురిసిన అకాల వర్షానికి మార్కెట్ లోని పొద్దుతిరుగుడు ధాన్యం కాస్త తడిసి ముద్దయింది. దీంతో అధికారుల నిర్లక్ష్యపు వైఖరి వల్లే ధాన్యం తడిసిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అప్పుసప్పు చేసి పంటలు పండిస్తే కొనుగోలు కేంద్రాల్లో అధికారులు నిర్లక్ష్యంతో చేతికందిన పంట కాస్త తడిసి ముద్దయ్యిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తడిసిన ధాన్యంను కొనుగోలు చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు.





# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

తొలి అడుగు, ఇల్లంతకుంట, ఏప్రిల్ 03 : ఇల్లంతకుంట :రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని ఇల్లంతకుంట మాజీ ఎంపిటిసీ ఒగ్గు నర్సయ్య అన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒగ్గు నర్సయ్య మాట్లాడుతూ భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మ్యాకల మల్లేశం, చెలిమిల్ల కనుకయ్య, బైరి బాలయ్య, పరాద మల్లేశం, మ్యాకల ఐలయ్య, ఎగుర్ల శ్యామ్, దత్తు, బైరి మల్లేశం, చుక్క కనుకయ్య, బీరయ్య, చుక్క బాబు, పెద్ది హరీష్, తొత్తల్ల ఐలయ్య, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి కలను సహకారం చేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ను అభినందించిన మాజీ మంత్రి హరీష్ రావు

- రాధాకృష్ణ ట్రస్టు ద్వారా నిర్మించిన ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన హరీష్ రావు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు
- రేవంత్ రెడ్డి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెల్వని ఏకైక సీఎం
- ఆరు గ్యారెంటీలు కాదు అరగారంటీలు కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం
- దమ్ముంటే బందోబస్తు లేకుండా ప్రజల్లో తిరగాలని సవాల్

తొలిఅడుగు కల్వకుర్తి నియోజకవర్గం (కడ్తాల్ ) ఏప్రిల్ 3 : పేదింటి కలను సహకారం చేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను మాజీమంత్రి, సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తోటు మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి లు అభినందించారు. కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో గత ఏడాది రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఇంటిని గురువారం హరీష్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పేద ప్రజలకు తన ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొని ఆడారు. మున్ముందు తన ట్రస్ట్ పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో బోయిన్ గుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం సభలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే హరిగోశలు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అరహామీ కూడా నెరవేర్చలేదని పండిపడ్డారు. తెలంగాణ ప్రజలను అనేక హరిగోశలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని పైరయ్యారు. ప్రజా పాలనను గాలికి వదిలి తన కుటుంబ ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని సూచించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి బందోబస్తు లేకుండా బోయిన గుట్ట తండకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సర్కార్ ది మాయ మాటలు తప్ప చేతలు ఒక్కటి లేదని అన్నారు. ప్రజలను మోసం చేసింది కాకుండా చివరికి దేవుళ్ళను కూడా ఒట్టేసి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ జడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, అనురాధపత్యా నాయక్, విజితా రెడ్డి, మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# సన్‌రైజర్స్‌కు పరీక్ష



తొలిఅడుగు ఐపిఎల్‌లో భాగంగా గురువారం జరిగే కీలక మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. రెండు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారింది. తొలి మ్యాచ్‌లో గెలిచిన హైదరాబాద్ ఆ తర్వాత వరుసగా రెండింటిలో పరాజయం చవిచూసింది. ఈ పరిస్థితుల్లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతాతో జరిగే పోరు సన్‌రైజర్స్‌కు సవాల్‌గా మారింది. బ్యాటింగ్ వైఫల్యం జట్టుకు ఇబ్బందిగా తయారైంది. తొలి మ్యాచ్‌లో తప్ప బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పోయారు. దీని ప్రభావం సన్‌రైజర్స్‌పై బాగానే పడింది. కోల్‌కతాతో జరిగే మ్యాచ్‌లోనైనా బ్యాటర్లు తమ తమ బ్యాట్‌లకు పని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక నైట్‌రైడర్స్‌కు కూడా మ్యాచ్ కీలకంగా మారింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోతోంది. మూడు మ్యాచుల్లో ఒక్క దాంట్లో మాత్రమే విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో కోల్‌కతా అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది. ఓపెనర్లే కీలకం.. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లు కీలకంగా మారారు. జట్టుకు శుభారంభం అందించాల్సిన బాధ్యత వీరిపై నెలకొంది. ఈ సీజన్‌లో అభిషేక్ ఆశించిన స్థాయిలో బ్యాట్‌ను ఝులిపించలేక పోతున్నాడు. మూడు మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. అతని వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా తయారైంది. ఇకపై జరిగే మ్యాచుల్లోనైనా అభిషేక్ మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచాల్సిన అవసరం ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన అభిషేక్ తన మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగితే జట్టు బ్యాటింగ్ కష్టాలు చాలా వరకు తీరిపోతాయి. ట్రావిస్ హెడ్ ఫామ్‌లో ఉండడం సన్‌రైజర్స్‌కు కలిసివచ్చే అంశంగా చెప్పాలి. ఈ మ్యాచ్‌లో కూడా అతనిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. అభిషేక్‌తో కలిసి జట్టుకు కళ్లు చెదిరే ఆరంభాన్ని అందించాల్సిన బాధ్యత హెడ్‌పై ఉంది. అతను దీనిలో ఎంత వరకు సఫలమవుతాడో వేచి చూడాల్సిందే.

# విశాఖలో వన్డే సమరం

తొలిఅడుగు ఈ ఏడాది సొంత గడ్డపై టీమిండియా ఆడే సిరీస్‌ల షెడ్యూల్‌ను భారత క్రికెట్ బోర్డు బుధవారం విడుదల చేసింది. స్వదేశంలో వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో భారత్ సిరీస్‌లు ఆడనుంది. విండీస్‌తో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా తలపడుతుంది. తొలి టెస్టు అక్టోబర్ రెండు నుంచి ఆరు వరకు అహ్మదాబాద్ వేదికగా జరుగుతుంది. రెండో టెస్టుకు కోల్‌కతా ఆతిథ్యం ఇస్తోంది. ఈ టెస్టు అక్టోబర్ 10 నుంచి 14 వరకు ఈడెన్ గార్డెన్ వేదికగా నిర్వహిస్తారు. ఈ సిరీస్ ముగిసిన తర్వాత సౌతాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. ఈ క్రమంలో సౌతాఫ్రికా రెండు టెస్టులు, మరో మూడు వన్డేలు, ఐదు టి20 మ్యాచుల్లో భారత్‌ను ఎదుర్కొంటోంది. తొలి టెస్టు నవంబర్ 14 నుంచి ఢిల్లీలో జరుగుతుంది. రెండో టెస్టు మ్యాచ్‌కు గౌహతి ఆతిథ్యం ఇస్తోంది. ఈ మ్యాచ్ నవంబర్ 22 నుంచి 26 వరకు జరగనుంది. ఇక ఇరు జట్ల మధ్య తొలి వన్డే నవంబర్ 30న రాంచీలో జరుగుతుంది. రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్ వేదికగా నిర్వహిస్తారు. మూడో వన్డేకు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ నగరం వేదికగా నిలువనుంది. డిసెంబర్ ఆరున ఈ పోరు జరుగుతుంది. ఇక సౌతాఫ్రికాతో తొలి టి20 మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో జరుగనుంది. రెండో టి20 డిసెంబర్ 11న చండీగఢ్‌లో, మూడో టి20 డిసెంబర్ 14న ధర్మశాలలో, నాలుగో టి20 డిసెంబర్ 17న లక్నోలో జరుగుతుంది. ఇక చివరి, ఐదో టి20 మ్యాచ్‌కు అహ్మదాబాద్ ఆతిథ్యం ఇవ్వనుండి. డిసెంబర్ 19న ఈ పోరు జరగనుంది. ఇక ఐపిఎల్ ముగిసిన వెంటనే టీమిండియా వరుస సిరీస్‌లు ఆడనుంది. ఇంగ్లండ్‌లో పర్యటించే భారత జట్టు ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది.

